LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

మే 2018

## పునరుద్ధరించబడిన దృష్టి మరియు గౌరవం



పుట్టుకతోనే చెవిటి, మూగ అయిన 43 ఏళ్ళ తనీరు వెంకటరమణ జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంది. ఆమెకు చూపు తగ్గిపోవడం మొదలవగానే ఆమె భర్త ఆమెను, వారి కూతురును వదిలిపెట్టి వెళ్ళిపోయాడు. అప్పటినుంచీ తల్లిమీద ఆధారపడిన ఆమె చూపు పూర్తిగా పోయింది. చికిత్స చేయించుకునే ఆర్థికస్తోమత లేక ఆమె వికలాంగ జీవితానికి రాజీపడిపోయింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని ఆమె గ్రామం సింగరాయకొండలో ఎల్విపిఇఐ ఒక కంటిపరీక్షా కార్యక్రమం నిర్వహించినప్పుడు మద్దతులేకుండా నడవలేని ఆమె పాకుతూ కనబడింది. విజన్ టెక్నీషియన్ భారతి ఆమెను సుధాకర్ అండ్ శ్రీకాంత్ రావి ఐ సెంటర్‌కు పంపింది. అక్కడ ఆమె రెండుకళ్ళ శుక్లాలకూ శస్త్రచికిత్స చేసారు. చూపు తిరిగివచ్చిన తనీరు తాను స్వతంత్రంగా నడవగలుగుతున్నందుకూ, ఇంటిపనులలో సహకరించగలుగుతున్నందుకూ అత్యంత ఆనందంగా ఉన్నది. ఆ తరువాత తన తల్లిని కూడా కేంద్రంలో శుక్ల శస్త్రచికిత్స చేయించుకోవడానికి ఒప్పించింది.

ప్రియమైన డా సుభద్రా జలాలీ,

మీ శనివారం వోటీలో మీతో ఉండటం ఒక గొప్ప జ్ఞానార్జన అనుభవం. మీరు చేస్తున్న పని, పని చేయడంలో మీ ఉత్సుకతతో నేను చాలా ప్రభావితమయ్యాను. మీరు చికిత్సనందిస్తున్న పిల్లలు అంధులుగా ఉండిపోకుండా కొంతైనా చూపు పొందగలుగుతారు అనేది చెప్పనవసరం లేదు. అదేకాకుండా, వారిలో ఈ సమస్యలు రాకమునుపే వారిని పరీక్షించే కార్యక్రమం వారిపట్ల మీ తపనను సూచిస్తుంది. మీతో ఇది నేను మొట్టమొదటిసారి సన్నిహితంగా కలవడం. అది నన్ను అమితంగా ఆకట్టుకున్నది.

డా షహ్నావాజ్ కాజీ

## తృప్తిచెందిన రోగి, సంతోషంగా ఒక జట్టు



మధ్య ఆఫ్రికాలోని కామరూన్‌కు చెందిన శ్రీమతి థామస్ మిన్సిలి ఏబా ఎల్విపిఇఐ విశాఖపట్టణం ప్రాంగణంలో తన కుడికంటిలో శుక్లానికి, ఎడమకంటిలో కార్నియా మార్పిడికి శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. ఎంతో సంతోషించిన ఆమె భర్త బృందానికి ఈ పద్యం రాశారు:

మీ స్వాగతానికి తృప్తి చెందాను
మీ సేవా ప్రమాణానికి తృప్తి చెందాను
మీ ఓర్పుకు తృప్తి చెందాను
మీ సరళత మరియు మీ నైపుణ్యానికి తృప్తి చెందాను
డా మెర్ల్ ఫెర్నాండెజ్, మీరు అపురూపం
మీరు మరియు డాక్టర్లు, టెక్నీషియన్లు, అడ్మినిస్ట్రేటర్లు & నర్సులు, ముఖ్యంగా కె గోపాలరావు (పేషంట్ కేర్ ఎగ్జిక్యూటివ్)
మిమ్మల్ని వదలడానికి మాకు బాధగా ఉన్నది కానీ మళ్ళీ మిమ్మల్ని చూస్తానని ఆశిస్తున్నాను.

సైట్ సేవర్స్ సిబ్బంది అందరికీ ధన్యవాదాలు, ప్రశంసలు తెలుపుకోవాలనుకుంటున్నాను, ముఖ్యంగా శ్రీమతి సుజాతా మిశ్రాకు (పేషంట్ కేర్, ఎల్విపిఇఐ, హైదరాబాద్). ఎప్పుడూ చిరునవ్వుతో ఉండే ఒక అద్భుతమైన వ్యక్తి ఆమె. రద్దీ సమయంలో కూడా తన ఓర్పును పోగొట్టుకోదు – అమర్ ప్రీత్ ఛాబ్రా